అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 28 మార్చి 2024 పేజీలు : 04



మోహిని అవతారంలో దర్శనం ఇస్తున్న శ్రీవారు

# మోహన నరసింహుడు

## - మోహిని రూపంలో దర్శనమిచ్చిన ఖాద్రీషుడు

కదిరి, మార్చి 27 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మైమరపించే సోయగాలు చంనక అమృత బాండాగారం ధరించి మోహనరూపుడైన శ్రీవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంతోపాటు తిరువీధులు సందడిగా మారాయి. ఉదయం యాగశాలలో నిత్య పూజా హోమం, అనంతరం గ్రామో త్సవం నిర్వహించారు. సంధ్య సమయంలో స్వామివారికి మోహిని అలంకారం గావించారు. పాలకలడిని మదించిన అనంతరం ఉద్భవించిన అమృతాన్ని రాక్షకులకు దక్కకుండా చేయడానికి శ్రీ మహావిష్ణువు మోహిని అవతారం దాలుస్తారు. శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో నరసింహావతారం కూడా ఒకటని భక్తులకు చాటడానికి నరసింహుడు మోహిని అలంకారంలో కనువిందు చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అన్ని రోజుల్లోనూ శ్రీవారు తిరువీధుల్లో మాత్రమే విహరిస్తారు. మోహిని ఉత్సవం రోజు కోరిన భక్తుడి ఇంటికెళ్లి దర్శనమిచ్చారు. బుధవారం రాత్రి ఆలయం నుంచి బయల్దేరిన శ్రీవారు తిరిగి ఆలయ ప్రవేశం గావించేది గురువారం మధ్యాహ్నానికి అని గుచ్చులు వాలు జడతో వయ్యారాలొలుకుతూ మల్లెల సౌరాగాలు వెంట రాగ మిరమిట్లు గొలిపే విద్యుత్ దీప కాంతులు, అలంకరణలో శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.


**నేడు ప్రజా గరుడ సేవ :**

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఖాద్రి లక్ష్మినరసింహుడు గురువారం ప్రజా గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం నిత్య పూజ హోమం అనంతరం గ్రామ సేవ నిర్వహిస్తారు. సంధ్య సమయంలో శ్రీవారు కురారుడై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. బ్రహ్మ గరుడ సేవను అన్ని బ్రహ్మోత్సవాల్లో ఒక్క రోజు మాత్రమే నిర్వహిస్తారు. భక్తుల కోరిక మేరకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు కనుక ప్రజా గరుడ సేవ అని పిలుస్తారు.

# నేడే చంద్రబాబు అనంతపురం రాక

## - మూడు చోట్ల బహిరంగ సభలు - ప్రజా గళం పేరుతో భారీ సభలకు సన్నాహాలు

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో**



ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. రాప్తాడు, శింగనమల, కదిరి నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మొదటిసారిగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు టిడిపి అధినేత చంద్రబాబు వస్తుండటంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. చంద్రబాబునాయుడు ఉదయం మదనపల్లి నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో పుట్టపర్తికి ఎయిర్‌పోర్టుకు చేరుకుని జిల్లాలో మూడు సభల్లో పాల్గొంటారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఉదయం 11 గంటలకు, శింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రలో మధ్యాహ్నం 2:20గంటలకు, కదిరి నియోజకవర్గ కేంద్రంలో సాయంత్రం 5:00 గంటలకు ప్రజాగళం పేరుతో ఏర్పాటు చేసే బహిరంగ సభల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో ముగ్గురు మహిళా అభ్యర్థుల తరుపున ప్రచారం చేస్తుండటం విశేషంగా చెప్పవచ్చు. రాప్తాడు టిడిపి అభ్యర్థి పరిటాల సునీత, శింగనమల అభ్యర్థి బండారు శ్రావణి, కదిరి టిడిపి అభ్యర్థి కందికుంట యశోదమ్మలకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొంటుండటం విశేషం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, శింగనమల అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఇతర నాయకులు చంద్రబాబు సభలను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హిందూపురం లోక్ సభ టిడిపి అభ్యర్థిగా బికె.పార్థసారధిని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాప్తాడు, కదిరి సభల్లో బికె.పార్థసారధిని గె లిపించాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఓటర్లను కోరే అవకాశం కనిపిస్తోంది. జిల్లా పర్యటనలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు టిడిపిలో టికెట్ రాక నిరాశతో ఉన్న నాయకులతోనూ, అభ్యర్థులతోనూ జిల్లాస్థాయి నాయకులతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# రాప్తాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా చాటుదాం

- చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రజాగళం సభలకు రాప్తాడు స్ఫూర్తి కావాలి - పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు
- నేడు రాప్తాడులోచంద్రబాబు ప్రజాగళం సభ - ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు




రాప్తాడులో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్, రాష్ట్ర నాయకులు

**రాప్తాడు, మార్చి 27 ప్రభాతవార్త**

రాప్తాడులో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటనేది ప్రజా గళం సభ ద్వారా చూపిద్దామని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. గురువారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రాప్తాడు రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు, కోవెల మూడి రవీంద్ర, రవి యాదవ్, రాజశేఖర్, నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పరిశీలించారు. జనం ఎంత మంది వస్తారు, అందుకు తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని సునీత నాయకులకు సూచించారు. అలాగే హెలీప్యాడ్ ప్రాంతాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు రాక నేపథ్యంలోరాప్తాడులో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వస్తున్నట్లు చెప్పారు. ఉదయం 11 గంటలకు రాప్తాడు బస్టాండ్‌సర్కిల్‌లో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా గళం సభలకు పెద్ద ఎత్తున స్పందన వస్తోందని, ఈ సభకు మించి రాప్తాడు నిర్వహించబోయే సభ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన పోవాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమనే అభిప్రాయంలో ప్రజలు ఉన్నారన్నారు. అందుకే చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ఈ స్థాయిలో జన స్పందన కనిపిస్తోందని సునీత అన్నారు.

# ధర్మవరం టికెట్‌పై వీడిన ఉత్కంఠ..!

## - పొత్తులో బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కు కేటాయింపు - బిసి వర్గానికి టికెట్ కేటాయింపు పట్ల పలువురు హర్షం



ప్రధాని నరేంద్రమోడితో సత్యకుమార్ (ఫైల్‌ఫోటో)

**ధర్మవరం, మార్చి 27 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ ధర్మవరం అభ్యర్థిగా సత్య కుమార్‌కు టికెట్ కేటాయించడం పట్ల నియోజకవర్గంలోని బిసిలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందుకు కారణం ధర్మవరం నియోజకవర్గంలో దాదాపు 52 సంవత్సరాల నుండి బిసికి ఏ పార్టీ కూడా టికెట్ ఇవ్వని పరిస్థితుల్లో ప్రస్తుతం ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఒక బిసి సామాజిక వర్గ అభ్యర్థికి టికెట్ ఇవ్వడంతో ఒక రకంగా నియోజకవర్గంలోని ద్వితీయ, కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు ఆనందంలో మునిగారని చెప్పవచ్చు. టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలకు చెందిన ఒసి సామాజిక వర్గ నాయకులు టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికి బిజెపి పార్టీ ధర్మవరం నియోజకవర్గం టికెట్‌ను ఒక బిసి సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్‌కు కేటాయించడం చాలా



సత్యకుమార్

ఆనందంగా వుందని నియోజకవర్గంలోని బిసిలు, ధర్మవరంనియోజకవర్గం బిజెపి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత సామాజిక వర్గాల నాయకులు ముమ్మరంగా పోటీ చేసి చివరకు వారి ఉనికి కోసం ర్యాలీలు ధర్నాలు నిర్వహించే విధంగా నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించినప్పటికి భారతీయ జనతాపార్టీ ఎట్టకేలకు పొత్తులో భాగంగా ధర్మవరం టికెట్‌ను బిసి సామాజికవర్గానికి చెందిన సత్యకుమార్‌కు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక రకంగా అధికారపార్టీ స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి గట్టి పోటీ ఏర్పడే అవకాశం వుందని బిసి సామాజిక వర్గ నాయకులు చర్చించుకోవడం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిజెపి ధర్మవరం శాఖ నాయకులు నియోజకవర్గం ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని ప్రతి ఒక్కరు భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సత్యకుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను, ప్రజలను అభ్యర్థించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మవరం బిజెపి శాఖ అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంబర్ సతీష్, అసెంబ్లీ కో కన్వీనర్ చట్ట నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, యువమోర్చా జిల్లా కార్యదర్శి జల్లా కార్తీక్ తదితరులు సత్యకుమార్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రాయలసీమపై బిజెపి ఫోకస్ ఫలితాలను ఇచ్చేనా..?

## - నాలుగు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన - ఓట్ల మార్పిడి జరిగేనా..!

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో**

రాయలసీమ జిల్లాలపై బిజెపి అధిష్టాన వర్గం ప్రయత్నాలు ఫలితాలను ఇస్తుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం అభిమానుల ఓట్లు బిజెపి పోలింగ్‌లో ఓట్ల మార్పిడి జరిగేనా అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. బిజెపి, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా అసెంబ్లీ స్థానాలకు బిజెపి స్థానాకలు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బుధవారం ప్రకటించింది. అందులో రాయలసీమ జిల్లాలకు సంబంధించి నాలుగు శాసనసభ స్థానాలు బిజెపికి కేటాయించారు. రాయలసీమలో ఇప్పటికే రాజంపేట, తిరుపతి లోక్ సభ స్థానాలను పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. బుధవారం ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో ధర్మవరం స్థానానికి వై.సత్యకుమార్, ఆధోని స్థానానికి బివి.పార్థసారధి, జమ్మల మడుగు స్థానానికి సి.ఆదినారాయణరెడ్డి, బద్వేల్ స్థానానికి బొజ్జ రోషన్న పేర్లను ప్రకటించారు. రాయలసీమలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక స్థానం కడప జిల్లాలో రెండు శాసనసభ, కర్నూలో ఒక శాసనసభ స్థానాలను

మిగతా 4లో...






# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

## - పల్లె కుటుంబం పుట్టపర్తికి అంకితం - పుట్టపర్తి తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

**అమడగూరు, మార్చి 27 ప్రభాతవార్త**

రాష్ట్ర భవిష్యత్తు, యువతకు ఉద్యోగాల కల్పన తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఆకులవారిపల్లి, చినగానపల్లి, కమ్మవారిపల్లి, మారుతిపురం, చిన్నపానపల్లి, బి.కొత్తపల్లి గ్రామాల్లో పల్లె సింధూరరెడ్డితో పాటు పల్లె కిషోర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో యువత, నిరుపేదల కుటుంబాల తలరాతలు మారాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పథకాల పేరిట ఒకవైపు బటన్ నొక్కుతూ మరోవైపు నిత్యాసరసరుకులు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, విద్యుత్, బస్సు చార్జీలు, ఇంటి పన్నులు, సిమెంట్ తదితర వాటి ధరలు పెంచుతూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం



మాట్లాడుతున్న పల్లె సింధూరరెడ్డి

మిగతా 4లో...

# అక్రమ సంబంధంతోనే అమర్‌నాధ్‌రెడ్డి హత్య

**సత్యసాయిజిల్లా మార్చి27 ప్రభాతవార్త ప్రతినిధి**

నల్లమాడ మండలం కుటాలపల్లి గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి హత్య అక్రమ సంబంధం వల్లే జరిగిందని ఎస్పి మాధవరెడ్డి పెర్కొన్నారు.గురువారం ఎస్పి కార్యలయంలో విలేఖరుల సమావేశంలో హత్యకు సంబందించిన వివరాలను మిడియాకు వివరించారు.ఈ నెల 24 వ తేదీ జరిగిన హత్యా సంఘటన 15 సంవత్సరాల తమ వివాహేతర సంబంధమునకు ముడిపడి ఉన్నదన్నారు. దుద్దుకుంట అమర్‌నాధ్‌రెడ్డి తన అక్రమసంబందానికి అడ్డుతగులుతున్నాడని భావించి అడ్డుతోలగించుకోవాలన్న ఉద్దేశంతో దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి మరియు అతని అనుచరులైన వీరా రెడ్డి,వినోద్‌కుమార్‌లు,కలసి పథకం ప్రకారమే మామిడితోటలో నిద్రిస్తున్న వ్యక్తి పై కోడవలితో దాడిచేసి చంపారన్నారు.వీరితో పాటు రమావత్ తిప్పేబాయి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.శ్రీనివాసరెడ్డి,విరారెడ్డిలపై గతంలో కొన్ని కేసులు నమెదు చేయడం జరిగిందన్నారు.ఎస్పి ఆదేశాలతో వీరిని 27 వతేదీ



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పి మాధవరెడ్డి

డిఎస్పి వాసుదేవన్ సూచనమేరకు నల్లమాడ సిఐ రాజేంద్రనాధ్‌యాదవ్,ఎసై రమేష్‌బాబు,తన సిబ్బందితో సంఘటనకు పాల్పడిన వ్యక్తులను నల్లమాడలో అరెస్టు చేశారు.ఈ హత్యా కేసును త్వరితగతిన చేదంచిన సిఐ,ఎస్సైలతో పాటు ఏఎసై సూర్యనారాయణ,కానిస్టెబుల్ నాగరాజు,నరసింహ,అశోక్,మనోహర్ లను ఎస్పి అభినందించిరు.ఈ నేరానికి ఉపయోగించిన వాహనాలను మరియు అయుధాలను సిజ్‌చేసి పోలీసులు స్వాధినం చేసుకున్నారు.

# రాజకీయ కుట్రకు బలైన గోనుగుంట్ల సూర్యనారాయణ

## - ఫలించని సూరీ కృషి

**ధర్మవరం టౌన్; మార్చి 27 ప్రభాతవార్త**

ఎట్టిపరిస్థితుల్లోనూ తానే ధర్మవరం ఎంఎల్ఎ అభ్యర్థినని, లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందుతానంటూ కొండంత నమ్మకంతో ఉన్న గోనుగుంట్ల సూర్యనారాయణ చివరకు రాజకీయ కుట్రకు బలైయ్యారు. చివరివరకూ అభ్యర్థుల జాబితాలో ఉన్న గోనుగుంట్ల పేరు మార్చి మరొకరి పేరు తెరమీదకు రావడం అందరినీ ఆశ్వర్యపరిచింది. స్వచ్ఛందంగా వేలమంది జనం తరలివచ్చి గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ భారీ ర్యాలీకూడా నిర్వహించారు. తన పేరు స్థానంలో మరొకరిపేరు వినపడడంతో తక్షణం విజయవాడ, ఢిల్లీకి వెళ్ళి బాజాపా అధినాయకులతో సంప్రదింపులు జరిపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. దీన్ని బట్టి గోనుగుంట్లకు వ్యతిరేకంగా పనిచేసిన రాజకీయ కుట్ర ఏపాటితో స్పష్టమవుతోంది. పొత్తులో భాగంగా ధర్మవరం స్థానం బిజెపికి కేటాయించడంతో ఆ స్థానాన్ని ఆశించిన టిడిపి అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ తరపున చిలకం మధుసూధనరెడ్డి డీలా పడ్డారు. బిజెపిలో ఏకైక నాయకుడిగా ఉన్న గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం సీటు ఖాయమని అందరూ భావించారు. ఇది గిట్టని ప్రత్యర్థులు కుయుక్తులు పన్ని ధర్మవరం సీటు మరొకరికి (సత్యకుమార్) దక్కేలా పావులు కదిపినట్లు చెప్పుకుంటున్నారు. పరిటాల కుటుంబానికి బద్ధశత్రువుగా భావించే గోనుగుంట్ల సూర్యనారా యణకు ఎలాగైనా ధర్మవరం సీటు రాకుండా ఉన్నత స్థాయిలో అడ్డుకున్నట్లు సమాచారం. హిందూపురం టిడిపి అభ్యర్థి బాలకృష్ణ ద్వారా బిజెపి చీఫ్ పురంద్రేశ్వరిని సంప్రదించి గోనుగుంట్లకు సీటు రాకుండా అడ్డుకున్నట్లు

మిగతా 4లో...



## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య





సింధు పెళ్లినాటి ఫోటో

సింధు మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబసభ్యులు

**హిందూపురం టౌన్, మార్చి 27 ప్రభాతవార్త**

భర్త అత్తమామల వేధింపులు తాళలేక సింధు (22) అనే వివాహిత బుధవారం లైజాల్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే సింధును ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అమడగూరు మండలం చిన్నగానిపల్లి గ్రామానికి చెందిన సుజాతమ్మ, శివయ్య దంపతుల కుమార్తె సింధుకు హిందూపురం పట్టణం నంది సర్కిల్ సమీపంలో వుంటున్న బాలాజీ, నిర్మలమ్మ కుమారుడు రేణుకరాజుతో ఏడాది క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో 5 లక్షల రూపాయల విలువగల బంగారంతో పాటు 50 వేల రూపాయల నగదు కట్నం కింద ఇచ్చినట్లు మృతురాలి తల్లిదండ్రులు తెలిపారు. అయితే వివాహం అయినప్పటి నుండి సంవత్సరకాలం కాపురం సజావుగా సాగిందని అనంతరం వివిధ కారణాలతో తమ కుమార్తెను భర్త అత్తమామలు వేధించారని ఆ వేధింపులు తాళలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని బాధితురాలి బంధువులు ఆరోపించారు. భర్త రేణుకరాజు ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుని పిల్లలు కాలేదని కట్నం తీసుకరావాలని వివిధ కారణాలతో నిత్యం తమ కుమార్తెను వేధించేవాడని మృతురాలి తల్లి సుజాతమ్మ ఆరోపించారు. అత్తారింటి వేధింపులు తాళలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని తమకు న్యాయం చేయాలని రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో బాధితురాలు బంధువులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ సిఐ రియాజ్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఏకశిల హనుమాన్ మండల పూజోత్సవం



దేవతామూర్తులను తెస్తున్న దృశ్యం

**హిందూపురం, మార్చి 27 ప్రభాతవార్త**




ఏకశిలా హనుమాన్ పూజల్లో కమిటీ బృందం

పట్టణంలోని దండురోడ్డులో మేళాపురం శ్రీఆంజనేయస్వామి దేవాలయం మాన్యం నందు 27 అడుగుల ఏకశిలా భారీ హనుమాన్ విగ్రహం నెలకొల్పి 40 రోజులు పూర్తయిన సందర్భంగా మండల పూజా వేడుకలు నిర్వహించారు. బుధవారం స్థానిక దేవాలయం ప్రాంగణంలో కలశారాధన, హోమాలు, శ్రీగణేష, హనుమాన్ విగ్రహాలకు అభిషేకాలు, భారీ హనుమాన్ విగ్రహానికి కలశాభిషేకం చేశారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులక అన్నప్రసాద సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణస్వామి, ప్రతినిధులు చౌడేష్, వెంకటేష్, ప్రియా గంగాధర్, ప్రభాకర్, అశ్వర్థరెడ్డి, నాగరాజు, వెంకటేష్, మునీంద్ర, అర్చకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లకిలో నారసింహుడు

**చిలమత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త**



స్వామివారిని ముత్యాలపల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీనరసింహస్వామి ముత్యాలపల్లకిలో ఊరేగారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారు ముత్యాలవెండి పల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారికి కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు మండల వ్యాప్తంగా పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో చిలమత్తూరు మెయిన్‌రోడ్డు జనసంద్రమైంది.

## తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

**అగలి, మార్చి 27 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డా.సునీల్‌కుమార్ అగళి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా దేవరపల్లి ఆంజినేయస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ ప్రవేశపెట్టారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో సూపర్ సిక్స్‌ను అమలు చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు, అభివృద్ధికి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.జగన్‌పాలనలో ఆంధ్రరాష్ట్రంలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, విజనరీ చంద్రబాబుకు మరొక్కసారి అవకాశం కల్పిస్తే పోలవరంను పూర్తి చేయడంతోపాటు రాజధానినినిర్మిస్తారని అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులెత్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగప్ప, రామకృష్ణప్ప, రామకృష్ణ యాదవ్, శివలింగప్ప, అలీఖాన్, రవిభూషణ్, క్యాతప్ప, గుండప్ప, మంజునాథ్, చౌడప్ప, గోవిందప్ప, చిదానందప్ప, కుమారస్వామి, హెచ్‌డి హాళ్లి, పి.బ్యాడిగెర, కెంకెర తదితర గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు.

## ముగిసిన పదవతరగతి పరీక్షలు

**కొత్తచెరువు మార్చి27 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ పదవతరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం సాంఘికశాస్త్రం చివరి పరీక్షతో సజావుగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు.రెండు డివిజన్‌ల్లో 115 కేంద్రాలలో జిల్లా వ్యాప్తంగా 22658 విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 21822 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు.836 మంది గైహాజరయ్యారు.హాజరు శాతం 96 గా నమోదు అయ్యిందని డిఈఓ తెలిపారు.

## వలస,వి.ఆగ్రహారంలో ఇంటింటికి వెళ్లి వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం,మార్చి 27,ప్రభాతవార్త**

మండల పరిధిలో వలస,వి.ఆగ్రహారం పంచాయతీలతో పాటు వీరాపురం గ్రామంలో నియోజకవర్గ వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ఇంటింటికి వెళ్లి బుధవారం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని,జిల్లా కార్యదర్శి జి.బి శివకుమార్, రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరి కాంతరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, ఎంపీపీ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.ఆగ్రహారం, వలస,నడలుడం,విరపసముద్రం, వీరాపురం తదితర గ్రామాల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా గత ఐదు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కోనసాగాలంటే వైసిపి విజయం సాధించి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేయాలని వారు కోరారు.జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు హితేంద్ర, నాగేంద్రప్ప, గడ్డం నాగరాజు,ఎంపిటిసిలు హనుమంత రాయ, నారాయణ, జయరాం,నిద్రగట్ట మంజునాథ్,నిద్రగట్ట నటరాజ్, హలుకూరు సురేష్, గోవర్ధన్, మను,శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం,మార్చి 27,ప్రభాతవార్త**

ప్రభుత్వ పరిధిలో ఉన్న అధికారులు,డీలర్లు,ఉపాధి హామీ సిబ్బంది, వాలంటీర్లు మరియు వివిధ శాఖల కింద పనిచేసే ఉద్యోగులు ఎన్నికల నియమావళిని ఉల్లంఠిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఓ మునిస్వామి, తహశీల్దార్ వెంకటసుబ్బయ్యలు తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపిబడిఓ కార్యాలయం నందు గ్రామ కార్యదర్సులు గ్రామ రెవెన్యూ కార్యదర్సులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి ఆర్వో అను మతి తప్పనిసరిగా ఎండాలన్నారు.అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రజలు ఎండల్లో తిరగకుండా అవగాహన కల్పించాలని గ్రామ స్థాయిలో దండోర వేయించడంతో పాటు కరపత్రాల ద్వారా తెలియజేయాలని వారు సూచించారు. అదేవిధంగా ఓఆర్ఎస్ పాకెట్లను స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో పెట్టుకోని ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోనే విధంగా మూగజీవులకు,పక్షులకు వేసవి తాపాన్ని భరించలేక నీటి సౌకర్యం ఉండకపోవడంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నీటి తొట్టేల్లో నీళ్లు నింపడంతో పాటు చిన్న చిన్న కుండల్లో అక్కడక్కడ నీటి వసతి ఏర్పాటు చేసి త్రాగునీటి వసతి కల్పించాలని ఆయన కోరారు.గ్రామ స్థాయిలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా నివారణ చర్చలు తీసుకోవడంతో పాటు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోని వచ్చి పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు.

## న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం

**మడకశిర మార్చి 27 ప్రభాతవార్త**

న్యాయవాదుల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన న్యాయవాదుల సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా జి.గోవిందరాజులు, ఉపాధ్యక్షుడిగా ఆర్.నాగేంద్ర, సెక్రెటరీగా కె.త్రిలోక్‌నాథ్, జాయింట్ సెక్రెటరీగా ఈ.జయరామ్ యాదవ్, కోశాధికారిగా సికె.హనుమంతరాయుడు మరియు లైబ్రెరీ, కంప్యూటర్ ఇంఛార్జ్‌గా వి.నాగరాజు లను ఎన్నుకొన్నారు. అనంతరం అధ్యక్షుడు జి.గోవిందరాజులు మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయం చేయడమే తన లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అలాగే న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయవాదుల సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దూరవిద్య కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**అమరాపురం,మార్చి 27,ప్రభాతవార్త**

మండల పరిధిలోని హలుకూరు గ్రామం వద్ద ఉన్న రమణ మహర్షి డిగ్రీ కళాశాల యందు డిగ్రీ రెగ్యులర్ మరియు దూరవిద్య కోర్సులకు దరఖాస్తులను ఆభ్వనిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్ తెలిపారు.అనంతపురం ఎస్కె యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్ కోర్సులు బీకాం కంప్యూటర్స్,బీకాం జనరల్,బిఎ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఆచార్య నాగర్జున దూరవిద్యకు సంబంధించి యూజీ మరియు పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.అసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పూర్తి వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలన్నారు.

## వైకాపా నుంచి తేదేపాలోకి చేరిక



చైడప్పను తెదేపాలోకి ఆహ్వానిస్తున్న గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, మార్చి 27 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని దాసరపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు చౌడప్ప మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిల ఆధ్వర్యంలో తేదేపా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి చౌడప్పకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈక్రమంలో గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలైందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, కరికెర రవిస్వామి, నాగరాజు, నాగభూషణం, చిత్తయ్య, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

**బుక్కపట్నం మార్చి 27 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం,పుట్టపర్తి రూరల్ సిఐ రాగిరి రామయ్య ఆధ్వర్యంలో బుక్కపట్నంలోని ప్రధాన వీధులలో పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రతి పౌరుడి ప్రథమికి హక్కు అని తెలిపారు.ప్రజలలోని అపోహలు,భయాలను తొలగించడానికే ఎస్పి ఆదేశాలతో ఈ కవాతు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఎస్సై రజారమేష్ మరియు బుక్కపట్నం,పుట్టపర్తి రూరల్ ఎస్సైలు సురేష్‌బాబు,కృష్ణమూర్తి,బిఎస్ఎఫ్,సివిల్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ప్రచారం చేసిన వైకాపా నాయకులు



ఎంపిటిసి వరలక్ష్మి, సర్పంచు సాహితీ రెడ్డిలు ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండలపరిధిలోని బూదువర్తి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి పెద్దన్న, శ్రీరంగ పురం సర్పంచు సాహితీరెడ్డి, ఎంపిటిసి వరలక్ష్మిల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి అందిస్తున్న పథకాలపై వారికి వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. అందులో భాగంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ మాట్లాడుతూ.. ఈ గ్రామంలో అందరికీ సౌకర్యాలను కల్పించామని ఏ మైనా సమస్యలు ఉంటే నా దగ్గరకు తీసుకు రావాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణకు మీరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మరల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, మారుతిరెడ్డి, వైస్ ఎంపిపి పుష్పావతి, వెంకటరెడ్డి, శ్రీరంగపురం వైస్ సర్పంచు మల్లికార్జున, చిత్తప్ప, మండల అధ్యక్షులు మజ్జన్న, జెఎసి కన్వీనర్ శ్రీనివాసులు, రమణేపల్లి సర్పంచు రమేష్, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, మారుతిరెడ్డి, పూల ప్రసాద్, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శంకర్, ధనుంజయ, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

**బొమ్మనహాళ్, మార్చి 27 ప్రభాతవార్త:**



పురుషోత్తం ఫైల్‌ఫోటో

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తం(45)బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు బొమ్మనహాళ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొంత కాలంగా సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తంకు గత రెండు రోజుల క్రితం తీవ్ర స్వస్థతకు గురై బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. ఆయన మతి చెందడంపై ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పూమాలలువేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా జనార్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జనార్ధన్‌రెడ్డి




జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు

**మడకశిర మార్చి 27 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని మైనగానిపల్లె లో వైబి హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఆయన అభిమానులు వరప్రసాద్ ఆధ్వర్యంలో జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్.జనార్ధన్‌రెడ్డి స్థానిక శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనేక మంది అభిమానుల మధ్య జనార్ధన్‌రెడ్డి కేక్‌ను కట్ చేసి అందరికి కేక్‌ను పంచిపెట్టారు. అందరం కలసి కట్టుగా ఉండి ప్రగతి సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, శివన్న, మంజునాథ్, మహాదేవ్, రవికుమార్, పవిత్ర, గోపాల్, ఈరన్న, రఘునాథ్, రంగనాథ్, రంగధామ, విజయ్, నందీష్, అశోక్, దేవరాజ్, చంద్రప్ప, లక్ష్మీపతి, మధుసూధన్ లతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చింతచెట్లు అడ్డంగా నరికిన రియల్టర్లు

- నామమాత్రపు కేసులతో అటవీశాఖ అధికారులు



చింత చెట్లను నరికిన దృశ్యం

**లేపాక్షి, మార్చి 27 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో మండలంలో చింత ఫలవృక్షాలు రియల్టర్ల స్వార్థానికి కనుమరుగవుతున్నాయి. మండలంలో ఇప్పటికే పలుమార్లు చింత ఫలవృక్షాలను అడ్డంగా నరికివేసినా అటవీశాఖ అధికారులు మాత్రం నామమాత్రపు అపరాధ రుసుముతో నేరస్తులను బయటపడవేస్తున్నారు. దీంతో కొందరు స్వార్థపరులు పచ్చదనాన్ని భస్మం చేస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికే సోమిరెడ్డిపల్లి, లేపాక్షిలో రెండు చోట్ల, మామిడిమాకులపల్లి తదితర గ్రామాల్లో చింతచెట్లను కొందరు నరికినా అటవీశాఖ అధికారుల చర్యలు ఏమిటనేది ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. లేపాక్షి పోలీసుస్టేషన్ పక్కనే వున్న 9 చింతచెట్లను సోమవారం రాత్రి వారికి తెలియకుండా నరికివేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహకందని విషయం. దాదాపుగా అరగంటలోపే 9 చింత వృక్షాలను అడ్డంగా కోసి ఎవరి కంటా పడకుండా ఆ రియల్టర్లు వెళ్లారంటే పరిస్థితి ఏ విధంగా వుందో అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. అయితే ఈ చింత వృక్షాలు నరికివేత, అటవీశాఖ అధికారులకు తెలిసి జరిగిందని గ్రామంలో పలువురు చర్చించుకోవడం విశేషం. ప్రధాన రహదారి పక్కనే చింతవృక్షాలు నరికివేశారంటే సామాన్య విషయం కాదు. ఇంతవరకు అటవీశాఖ అధికారులు చెట్లు నరికివేత దారులపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు. ఫల వృక్షాలు నరికిన సమయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు అయితే ఇప్పుడు రాత్రికి రాత్రి 9 ఫల వృక్షాలు నెలకొరిగేవి కావని పలువురు పేర్కొంటున్నారు. హిందూపురం అటవీశాఖ అధికారి రియల్టర్లకు తగిన సూచనలు ఇవ్వడంతోనే చింత చెట్లు నెలకొరిగినట్లు కూడా పలు విమర్శలు తలెత్తుతున్నాయి. చింత చెట్లు నరికేందుకు అటవీశాఖ అధికారుల అనుమతులు ఇవ్వడం లేదు. చింత చెట్లు నరికిన తరువాత నరికిన వారిపై ఎలాంటి కేసులు నమోదు చెయ్యకపోగా నామమాత్రపు అపరాధ రుసుమును వసూలు చేస్తున్నారు. దీన్ని అలుసుగా తీసుకున్న రియల్టర్లు ఏదో ఒక శుభ సమయంలో అటవీశాఖ అధికారుల నుండి అనధికార అనుమతులను పొంది అడ్డంగా నరికి వేయడం జరుగుతోంది. ఆ తరువాత నాటకీయంగా అటవీశాఖ అధికారులు విషయం తెలుసుకుని చెట్లు నరికిన ప్రదేశానికి చేరుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు అందరికి తెలిపి నామమాత్రపు అపరాధ రుసుముతో చెట్లు నరికిన వారిని బయటపడేస్తున్నారు. ఇప్పటికైనా చింత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరొకరు పచ్చని చెట్లను నరికేందుకు భయపడే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మండల కేంద్రాలలో దివ్యాంగ పిల్లలకు అసెస్మెంట్ క్యాంపులు

**కొత్తచెరువు మార్చి27 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో భవిత మండలకేంద్రాలలో మార్చి 30వతేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు దివ్యాంగుల పిల్లలకు అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించ బడుతాయని డిఈఓ మీనాక్షి తెలిపారు.క్యాంపుల వివరాలు మార్చి30వ తేదీన ధర్మవరం భవితకేంద్రం పరిధిలో ధర్మవరం,బత్తలపల్లి, తాడిమర్రి, రామగిరి,చెన్నెకొత్తపల్లి,కనగానపల్లి,మండలాలు హాజరుకావాలి. ఏప్రిల్ 1వ తేదీ కదిరి భవిత కేంద్రంగా కదిరి,ఒడిసి,ఎన్ పి కుంట, నల్ల చెరువు, తలుపుల,తనకల్లు,అమడగూరు,మండలాలు హాజరుకావాలి. ఏప్రిల్ 2 వతేదీన హిందూపురం భవిత కేంద్రం పరిధిలో హిందుపురం, లేపాక్షి, చిలమత్తురు, పరిగి,సోమందేపల్లి,పెనుకొండ మండలాలు హాజరుకావాలి. ఏప్రిల్ 3వ తేదీన మడకశిర భవితకేంద్రం పరిధిలో మడకశిర,అగళి, గుడిబండ, రొళ్ళ,రొద్దం, అమరాపురం మండలాలు హాజరు కావలి, ఏప్రిల్4 వ తేదీన పుట్టపర్తి భవిత కేంద్రం పరిధిలోని పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, గోరంట్ల,నల్లమాడ, ముదిగుబ్బ మండలాలు హాజరు కావలి. దివ్యాంగ పిల్లలు అసిస్టెంట్ క్యాంపులను సద్వినియోగం చేసుకొవాలని డిఈఓ తెలిపారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

**కొత్తచెరువు మార్చి 27 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్న పది మోడల్ స్కూల్లో అర్హులైన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకొవాలని సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు మీనాక్షి తెలిపారు.ప్రభుత్వ,ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఆంగ్ల మధ్యమంలో ఎంపిసి,బైపిసి,ఎంఇసి,సిఈసి గ్రూపులలో ఉచిత విద్య పొందగోరు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొవాలి మార్చి28నుండి మే 22 వరకు నెట్ బ్యాంకింగ్ డెబిట్ ఆర్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి గేట్‌వే ద్వారా రుసుము చెల్లించాలి అనంతరం వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించబడును ఆ జనరల్ నెంబర్ ఆధారంగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొవాలన్నారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,డిప్యూటి,లేదా ఎంఈఓలను సంప్రదించాలని తెలిపారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో 7/7/2023 తేదీన ఉరవకొండ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా 13కోట్ల రూపాయలు కేటాయించారని, బెలుగుప్ప మండల ప్రజలు ఎమ్మెల్సీ శివరామిరెడ్డిపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణానికి సహకరించినందుకు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోదుద్దుకుంట సూరి, నాగేశ్వర్‌రెడ్డి, జీడిపల్లి రాజు, యలవలంకల చౌదరి, మో హన్, అంజిన్‌రెడ్డి, సర్పంచు పురుషోత్తమ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటకా మద్యం స్వాదీనం

**బ్రహ్మసముద్రం మార్చి 27 ప్రభాతవార్త,**



అరెస్ట్ చూపుతున్న పోలీసులు

మండంలోని ఎరడికెర చెక్‌పోస్టువద్ద అక్రమంగా కర్నాటకా మధ్యం తరలిస్తున్న కళ్యాణ దుర్గంకు చెందిన మధు అనేవ్యక్తి ద్రిచక్రవాహనంలో కర్నాటకా మధ్యం 197 టెట్రా ప్యాకేట్లను తరలిస్తుండగా ఎరడికెర చెక్‌పోస్టు పోలీసులు అరెస్ట్‌చేసి వారిపై కేసునమోదుచేసి రిమాండ్‌కు పంపినట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు.

04ATP27_04ATP27.qxd 27-03-2024 PM 11:46 Page 1



## బాబురాకకై ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మార్చి 27 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నేడు గురువారం కదిరి పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా బుధవారం ఆయన సంబంధించిన హెలీ ప్యాడ్ దిగే స్థల పరిశీలనను స్థానిక ఎస్‌టి ఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలను పరిశీలించారు. పట్టణ సిఐ పుల్లయ్య, యువనేత పవన్‌కుమార్‌రెడ్డితో కలిసి కందికుంట వెంకట ప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు అన్ని జాగ్రత్తలు తీసుకోకుండా అధికారులకు సూచించారు.

**నేడు ఇఫ్తార్ విందు :** మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా నేడు గురువారం పట్టణానికి విచ్చేస్తున్నట్లు టిడిపి ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ముస్లిం ఆచారాలను, సాంప్రదాయాలను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ తమ నాయకులు గౌరవ స్తామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ముస్లిం జీవితాల్లో వెలుగులు నింపింది టిడిపి అని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ ముస్లిం అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని మెట్ట మొదటి సారిగా కదిరికి చంద్రబాబునాయుడు పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారన్నారు. ఇఫ్తార్ విందులో ఎలాంటి రాజకీయాలు లేవని ప్రతి ఒక్క ముస్లిం మైనార్టీ సోదరులు, ఇమామ్‌లు, మౌజంలు, పీఠాధిపతులు, ఆలిలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు నియోజకవర్గ పరిశీలకులు వహిదాషేక్ పాల్గొన్నారు.

## ఆర్.జి.రత్నాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి పల్లె



రత్నాకర్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర, పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

పుట్టపర్తి శ్రీభగవాన్ సత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్‌జె.రత్నాకర్‌ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి, ఆమె భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. పుట్టపర్తిలోని ఆర్‌జె.రత్నాకర్ నివాసానికి బుధవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు విచ్చేసి ప్రత్యేకంగా రత్నాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తమ నివాసానికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూరా రెడ్డి, భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలను ట్రస్టు సభ్యులు రత్నాకర్ సాదరంగా స్వాగతంపలికారు. తన కోడలు పల్లె సింధూర, కుమారుడు పల్లె కృష్ణ కిషోర్ రెడ్డిని రత్నాకర్‌కు ప్రత్యేకంగా పరిచయం చేశారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లె సింధూర రెడ్డికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ఆల్ ద బెస్ట్ అని విషెస్ చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని రత్నాకర్ ఆమెను అభినందించారు.

## అభివృద్ధి అజెండాతోనే కళ్యాణదుర్గంలో పోటీ చేస్తున్నా..అదరించండి

### - టిడిపి అభ్యర్థికి గ్రామ,గ్రామాన ఘనస్వాగతం-నుదుట తిలకం దిద్దిన మహిళలు



టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబును గజమాలతో ఘనంగా అహ్వానిస్తున్న దృశ్యం



నుదుట తిలకం దిద్దుతున్న తెలుగు మహిళలు

కళ్యాణదుర్గం, మార్చి 27 ప్రభాతవార్త :

వెనుకబడిన ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయా లనే అజెండాతోనే కళ్యాణదుర్గం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అశీర్వ దించి ప్రజా సేవకు అవకా శం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిదిలోని శెట్టూరు మండలం మాకొడికి, కరిడి పల్లి, తదితర గ్రామాల్లో అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ,గ్రామాన గజమాలలతో ఘనంగా సన్మానించగా, మహిళలు తిలకం దిద్ది అహ్వానించారు.( పత్యేక ప్రచార వాహనంపై వచ్చిన అభ్యర్థి అమిలినేనికి డమ్ము వాయిద్యాలతో సందడి చేస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు వెంటనడిచారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్రబాబు ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సాగు నీరు –తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని, అలాగే గుంతల రోడ్డులను పునర్మించి మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, కనుక రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి అశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు తిప్పే స్వామి,సీనియర్ నాయకులు శివశం కర్, గురుప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## విశ్వాసం లేని కుక్క మెట్టు గోవిందరెడ్డి - ఎంఎల్ఏ కాపు రామచంద్రారెడ్డి



ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, మార్చి 27 ప్రభాతవార్త:

రాజకీయాల్లో విశ్వసనీయత, విశ్వాసం లేని విధంగా అవగాహన లేక 20 ఏళ్ళుగా రాజకీయాలు చేస్తూ ఏనాడూ ఉన్న పార్టీకి న్యాయం చేయని మెట్టు గోవిందరెడ్డి నన్ను ప్రజాక్షేత్రంలోకి రావాలని పేర్కొనడం విడ్డూరంగా వుందని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ మెట్టు గోవిందరెడ్డి తనను ప్రజాక్షేత్రంలోకి రావాలని పేర్కొనడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మెట్టుకు ఏపిఐఐసి ఛైర్మెన్ పధవిఇస్తే ప్రతిపక్షాలు ఏవిధంగా విమర్శించినా ఏనాడూ నోరుమెదపని నీవు ఈనాడు నా గురించి మాట్లాడేకి నోరు ఎలా వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పార్టీలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల దుమ్మెతిపోసిన మాట వాస్తవేనని ప్రతిక్షాలు కూడా తమపై ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ రాజకీయంలో ఇలా మాట్లాడటం మామూలేనని కానీ నేను నీమాదిరి కనీసం ప్రతిక్షాలకు కౌంటర్ కూడా ఇవ్వకుండా నోరు మెదపకుండా దద్దమ్మలా కూర్చొవడం చేయలేదన్నారు. వైసీపీని జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టినా పల్లెత్తిమాట మాట్లాడని నీకు పార్టీపట్ల విశ్వాసం, నిజాయితీ, సిబ్బద్దత ఎక్కడికి పోయిందని నిలదీశారు. దీనిబట్టి చూస్తే దొంగలు పడిన మోరగని విశ్వాసం లేని కుక్కకు నీకు తేడా ఎక్కడ ఉందని యద్దే వశారు. విడియోలు పెడితే బాధనీకేంటని పేర్కొంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయదు ర్గంలో ఎక్కడ ఉందని వీడి యోల్లోన తప్ప పార్టీ లేదన్నారు. అయితేళ్ల ఏవరి మోహం చూడకుండా పార్టీ కార్యక్రమాలను పట్టించు కోకుండా ఎక్కడో మూలన కూర్చొన్న నీకు జగన్‌మోహన్‌రెడ్డి సీటు కేటాయిస్తే వచ్చావని, ఇప్పుడు కూడా పార్టీలోఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకుల పేర్లు కూడా నీకు తెలియవని యద్దేవశారు. వచ్చేఎన్నికల్లో రాయదుర్గంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడిపోతుందని ఆయన జోష్యం చెప్పారు.

## రాయలసీమపై బిజెపి ఫోకస్ ఫలితాలను ఇచ్చేనా..?

**( మొదటి పేజీ తరువాయి )** బిజెపి కేటాయించినట్లు అయింది. బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉన్న వై.సత్యకుమార్ అనూహ్య పరిణామాల మధ్య ధర్మవరం శాసనసభ స్థానాన్ని చేజిక్కించుకున్నారు. హిందూపురం లేదా అనంతపురం లోక్ సభ సీటు కోసం గట్టిగా ప్రయత్నం చేసిన వై.సత్యకుమార్‌కు ధర్మవరం అసెంబ్లీ స్థానాన్ని కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. ధర్మవరం శాసనసభ స్థానం కోసం బిజెపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. ఎవరికి వారు ఎత్తుకలు పై ఎత్తులు వేశారు. చివరకు వారిద్దరికి కాకుండా సత్యకుమార్‌కు అవకాశం వచ్చింది. తమ నేతలకు ధర్మవరం టికెట్ రాకపోవడంతో ఇటు గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారలు, అటు యువనాయకుడు పరిటాల శ్రీరామ్ మద్దతు దారులు ఎవరికి వారు నిరాశ నిస్పృహలతో ఉన్నారు. గోరంట్ల సూర్యనారాయణకు టికెట్ దక్కకుండా యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ వేరువేరు లాబియింగ్‌ల ద్వారా గట్టి ప్రయత్నం చేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పార్థ డెంటల్ క్లీనిక్ అధినేత పివి.పార్థసారథి గత కొంత కాలంగా బిజెపిలో ఉన్నారు. అయినప్పటికీ అనంతపురం లోక్ సభ స్థానం టిడిపి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. చివరకు కర్నూలు జిల్లా ఆధోని నుంచి బిజెపి తరుపున పోటీ చేసేందుకు అవకాశం దక్కడం విశేషం. మాజీ మంత్రి సి.ఆదినారాయణరెడ్డికి జమ్మల మడుగు స్థానం, బొజ్జ రోషన్నకు బద్వేల్ స్థానం దక్కింది. ఇటీవలే బొజ్జ రోషన్న తెలుగుదేశం పార్టీని వీడి బిజెపిలోకి చేరారు. ఇదిలా ఉండగా రాయలసీమలో రెండు లో క్ సభ స్థానాలు, నాలుగు అసెంబ్లీ స్థానాలు బిజెపి పొత్తులో భాగంగా సీట్లు చేజిక్కించుకోవడం ద్వారా రాయలసీమజిల్లాలపై బిజెపి ఫోకస్ పెట్టినట్లు అర్థం అవుతోంది. ఇందులో భాగంగా బిజెపి ప్రయత్నాలు ఏ మేరకు ప్రయత్నాలు ఇస్తాయి, బిజెపి అభ్యర్థుల గెలుపుకోసం టిడిపి, జనసేన నేతలు ఏ మేరకు పని చేస్తారన్నది వేచిచూడాల్సి ఉంది.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

**( మొదటి పేజీ తరువాయి )** దాదాపు 12 లక్షల కోట్ల అప్పుల్లో వుందన్నారు. చంద్రబాబు వస్తేనే యువత కోసం పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. గతంలో కియా పరిశ్రమ తీసుకొచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ప్రతిపక్ష నాయకులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసులు పెరిగి పోతున్నాయన్నారు. ఈ అరాచక పాలనను రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపడానికి మే 13న సిద్ధంగా వున్నారన్నారు. పల్లె కుటుంబం ఎల్లప్పుడూ పుట్టపర్తి నియోజకవర్గంతో పాటు నాయకులు, కార్యకర్తలకు అంకితమన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు ఓటు వేసి పల్లె సింధూరరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. అలాగే చినగానపల్లి, గాండ్లవారిపల్లి, బి.కొత్తపల్లి గ్రామాల్లో దాదాపు వంద మంది కుటుంబాలు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి కాలే నాయక్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, సీనియర్ నాయకులు దేవర శ్యాం బాబునాయుడు, కృష్ణంనాయుడు, మహిళా అధ్యక్ష ుురాలు గాయత్రి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టైలర్ రామాంజులు, పుట్టపర్తి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.మంజునాథ్, రామచంద్ర, రాజారెడ్డి, ఒంటూరు ఆదినా రాయణరెడ్డి, టిఎన్‌టియుసి స్టూడియో మూర్తి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, కుమార్‌రెడ్డి, కుమ్మర రెడ్డప్ప, చలమయ్య, బోడెప్ప, మారుతి, డైమండ్ తుమ్మెలరెడ్డి, మాజీ ఎంపిటిసి గోవిందనాయుడు, నంజప్ప, అశోక్, ఆనంద్, ప్రసాద్, రెడ్డపన, చాంద్‌బాష, శీనా, డాక్టర్ రవి, తెలుగు యువత కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్‌నాయుడు, రమేష్‌నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రకు బలైన గోనుగుంట్ల సూర్యనారాయణ

**( మొదటి పేజీ తరువాయి )** వార్తలు వినిపిస్తున్నాయి. స్థానిక వైసిపి, టిడిపి నాయకుల సంయుక్త పథకరచనతో గోనుగుంట్లకు చెక్ పెట్టినట్లు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో పట్టుఉన్నప్పటికీ ధర్మవరం ప్రజలకు ముక్కుమొహం తెలియని సత్యకుమార్‌ను బరిలోకి దింపడంలో అంతర్యం ఏమిటోనని జనం అయోమయం వ్యక్తం చేస్తున్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు అభాగ్యులను ఆర్థికంగా ఆదుకుంటూ తాను ఉన్నానంటూ బరోసా ఇచ్చిన గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం టిక్కెట్ రాలేదని తెలిసిన ధర్మవరం ప్రజలు ఆవేదనకు గురయ్యారు. నిత్యాన్నదానంతో పలువురి ఆకలితీరుస్తున్న గోనుగుంట్ల చేసిన చెడు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాన్ని గోనుగుంట్ల ఎలా చూస్తారో వేచిచూడాల్సి ఉంది. స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తారా? లేక పార్టీ ఎంపిక చేసిన బిజెపి అభ్యర్థి సత్యకుమార్ విజయానికి పాటుపడతారా, మరో పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తారా? తాత్కాళికంగా రాజకీయాలకు దూరంగా ఉంటారా అన్నది తెలియాల్సి ఉంది.

## ఈవిఎం గో డౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ అరుణ్‌బాబు

ధర్మవరం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

ధర్మవరం మార్కెట్‌యార్డులోగల ఈవిఎం గోడౌన్‌ను బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచేచ సార్వత్రిక ఎనిన్కలను నియమ నిబంధనలు చట్టరీత్యా నిర్వహిస్తామని కలెక్టర్ అరున్‌బాబు తెలియజేశారు. అధికారులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు మధ్య గోడౌన్‌ను తెరిపించి, ఈ విఎం, బ్యాలెట్ పేపర్, కంట్రోల్ యూనిట్, ఈవి ప్యాట్‌లను ఆయన పరిశీలిస్తూ, వాటిని వినియోగించే పద్ధతిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఎమ్మార్వో రమేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాపు.. దమ్ముంటే కాలువతో కలిసి ప్రచారం చేయ్.....మెట్టు



ప్రచారంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం, మార్చి 27 ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిజేపి, టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తున్నాయి కాబట్టి ఇన్నిరోజులు జగన్‌మోహన్‌రెడ్డిని పొగిడి తెలుగుదేశం పార్టీని తిట్టిన నీవు రాయదుర్గంలో బిజేపి, టిడిపి కండువాలు వేసుకొని దమ్ముంటే కాలవ శ్రీనివాసులతో కలిసి ప్రజాక్షేత్రంలో ప్రచారం చేయాలని మెట్టు గోవిందరెడ్డి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. బుధవారం ఆయన పట్టణంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. ఇన్ని రోజులు చంద్రాబాబును తిట్టిన నోటితోనే నేడు పొగుడుతున్నాడని, గతంలో రాయదుర్గంలో కాపు, కాలవ అక్కొరికొక్కరు విమర్శించుకున్న నేడు వారినే పొగడటం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఎదుటి ప్రత్యర్థిని ఓడించాలనుకోవడం పరిపాటేనన్నారు. గెలుపోటములు సహజమేనన్నారు. వచ్చేఎన్నికల్లో మెట్టు గోవిందరెడ్డి ఓడిపోతాడంటున్న కాపు రామచంద్రారెడ్డి చెప్పిన మాటలు ఆయన రాజకీయ విజ్ఞతకి వదిలేస్తామన్నారు. గెలుపోటములు ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుం దామని సవాల్ విసిరారు. జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయన్నారు. జగన్‌మో హన్‌రెడ్డి రెండోసారి సీఎం చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కాపు రామచంద్రారెడ్డి ప్రజా క్షేత్రంలో వచ్చి ఏనోటితోనైతే జగన్‌మోహన్‌రెడ్డిని పొగిడినాడో అదే నోటితో తిట్టి ప్రజలను ఓటు అడగాలని సూచించారు.

## ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 27 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల కోసం అన్ని విధాల సన్నద్ధం కావలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం రిటర్నింగ్ అధికారులతో సాధారణ ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌ని దియా దేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్‌ఒ జి.రామకృ ష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఎన్కోర్‌ను బలోపేతం చేయడం జరిగిందని, ఈ విషయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియ చేయాలన్నారు. జిల్లాలో మోడల్‌కోడ్ ఆఫ్ కాండెక్ట్‌ను పకడ్బంధీగా అమలు చేయాలని, ఎక్కడా ఎంసిసి ఉల్లంఘన జరగకుండా చూడాలన్నారు. ఎంసి సిపై గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారం, సమావేశాలు, వాహన, లౌడ్‌స్పీకర్, తదితర వాటికి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్కోర్ యాప్ దరఖాస్తులకు నిర్దేశిత సమ యంలోగా రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి మంచానికి పరిమితమైన, 85 ఏళ్ల దాటిన వారి డేటాను మరియు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని విభిన్న ప్రతిభావంతుల ఓట ర్లను సేకరించాలని, ఇప్పటి వరకు ఎంత డేటా సేకరించారు అనేది పరిశీలించాలన్నారు. ఏప్రిల్ మొదటి వారం లో పోలింగ్ పర్స నల్‌కు సంబంధించి శిక్షణ నిర్వహించాలని, ఏప్రిల్ 12 నుండి 15వతేదీ లోగా ఈవిఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహి ంచాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాలు చేయాలని, వాటిలో సిసి కెమెరాలు పెట్టించాలన్నారు. ఓటింగ్ శాతం పెంచ డంపై ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టా లన్నారు. పోలింగ్ పర్స నల్స్ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ఆర్‌ఒలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వెన్నెల శీను, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, నోడల్ అధికారి ఉమామ హేశ్వరమ్మ, డిప్యూటి కలెక్టర్ విశ్వనాథ్, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, ఎన్నికల సెల్ సూపరిండెంటెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లివద్ద హగరి నదిపై రూ.13 కోట్లతో నూతన వంతెన

### -ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త

నియోజవర్గంలోని బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామ సమీపంలోవున్న హగరి నదిపై కూలిన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఉరవకొండ విలేఖరులతో మాట్లాడారు. పాత వంతెన గత ఏడాది తీవ్ర వరదల సమయంలో కూలిపోగా తాను సదరు వంతెనను పరిశీలించి అక్కడ నూతన వంతెన నిరి ్మంచాల్సిన ఆవశ్యకతను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దాదాపు 34 గ్రామాల ప్రజలు రాకపోకలు, రవాణాకు ఉపయోగపడుతున్న ఈ వంతెన కూలిపోవడంతో రాయదుర్గం, అనంతపురం, బళ్లారి, చెల్లికెర తదితర పట్టణాలకు రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందన్నారు. దీంతో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ కారణంగా నూతన వంతెన మంజూరుకాగా వంతెన నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయన్నారు.

**సీయం ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు :** కూలిపోయిన పాత వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి 13 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి రాకపోకలను పునరుద్ధరించడానికి ఎంతో కృషి చేసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు బెలుగుప్ప మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. సీయం, ఎమ్మెల్సీ తోపాటు నేషనల్ హైవే చీఫ్ ఇంజనీర్ రామచంద్ర, ఎస్ఇ హరిప్రసాద్, డియంసి మదన్ మోహన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్, దుద్దేకుంట సూరి, వెంకటేష్, నగేష్‌రెడ్డి, వెంకటరెడ్డి, పురుషోత్తం, అంజనరెడ్డి, చౌదరి, బాబునాయక్, తిమ్మరాజు, భాస్కర్‌రెడ్డి, ముత్యాలరెడ్డి, శ్రీనివాసులు, తిప్పేస్వామి, రాజు, ఆంజనేయ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు వైసీపీలో చేరిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



పార్టీలోకి చేరుతున్న దృశ్యాలు

ధర్మవరం రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని 27, 15 వార్డుల్లో పలు కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ పార్టీలోకి చేరారు. టిడిపి నుంచి వైకాపాలో చేరడం సంతోషించ దగ్గ విషయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 27వ వార్డు ఇన్‌చార్జ్ కామి ఒడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 215 కుటుంబాలు 15వ వార్డులో కౌన్సిలర్ కుండా చౌడయ్య ఆధ్వర్యంలో 90 కుటుంబాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సిపి పార్టీలోకి చేరారు. ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి నుంచి వైఎస్ఆర్‌సిపిలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్ఆర్‌సిపి సంక్షేమ పథకాలే తమను ఆకర్షితులై తమను పార్టీలో చేరడం జరిగిందన్నారు. 305 కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవరత్నాలు అనేసంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల వారికి అర్హులైన వారికి సమ న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నీలూ రి ప్రకా స్, కోటిరెడ్డి బాలిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖరీం, కౌన్సిలర్లు చంద మూరి నారాయణరెడ్డి, పెనుజూరు నాగరాజు, మాసపల్లి సాయికుమార్, చింత ఎల్లయ్య, వార్డు ఇన్‌చార్జులు నాయకులు తొండమల రవి, ఎ స్పీ బాషా, సాదిక్, శ్రీనివాసులు, అమీర్‌బాషా, ఎం. బాసా తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సరిహద్దులు దాటకుండా అప్రమత్తంగా ఉండండి

### -సెబ్ స్టేషన్, చెక్‌పోస్టుల తనిఖీలో సెబ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య



ఉరవకొండ సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేసి అధికారులకు సూచనలిస్తున్న సెబ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య



జాతీయ రహదారిలో వాహనాల తనిఖీను పర్యవేక్షిస్తున్న డీసీ, ఏఈఎస్

ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త

అక్రమ మద్యం ఎట్టిపరిస్థితుల్లోనూ సరిహద్దులు దాటరాదని ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఇది కొలమానమని అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య ఆదేశించారు. బుధవారం ఆయన ఉరవకొండ సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించి నేరాల సంఖ్యపై స్థానిక అధికారులతో ఆరా తీశారు. ఉరవకొండ సెబ్ స్టేషన్ కర్నాటక సరిహద్దు స్టేషన్ కనుక నిత్యం అప్రమత్తంగా ఉండాలని అక్రమ మద్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం డిప్యూటీ కమీషనర్ ఏఈఎస్ ఎం.శ్రీరా మ్‌తో కలిసి కర్నాటక రాష్ట్ర సరిహద్దులో డోనేకల్లు, విడపనకల్లు చెక్‌పోస్టు లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలను పర్యవేక్షిం చిన ఆయన ప్రతిఒక్క వాహనాన్ని క్షుణ ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పాత నేరస్తుల నడవడికలపైన నిఘా ఉంచాలని, అక్రమ మద్యం గోదాములు ఎక్కడైనా ఉన్నాయేమో ఆరా తీయాలని సూచి ంచారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో సెబ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌కుమార్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల కుటుంబం పల్లెల్లో మళ్ళ ఫ్యాక్షన్ రేకెత్తిస్తోంది

### - పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే మళ్లీ జగన్‌రావాలి - రాప్తాడు వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ప్రచారంనిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

పరిటాల క ఉటుంబం రాప్తాడు నియోజకవర్గానికి ఏమి చేసిందంటే ఫ్యాక్షన్ అనే ముద్ర వేసి మాయని మచ్చగా తెచ్చారు. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే మళ్లీ జగన్ అధికారంలోకి రావాల్సి న అవసరం ఉందని రాప్తాడు వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఒకసారి ఆలోచించాలి. నాలుగున్నరేళ్ల ప్రశాంతంగా ఉన్న పల్లెల్లోకి ఈ రోజు పోయి చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీ కుటుంబం వల్ల వందలాది కుటుబాలు నష్టపోయాయి. ఇప్పటికీ పాతపద్దఇ మానుకోకపోతే భగవంతుడు కూడా మిమ్మల్ని క్షమించడని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హితవు పలికారు. బుధవారం రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం పర్వత దేవరపల్లి, దాదులూరు, దాదులూరు కొట్టాల, చంద్రచర్ల, కుర్లపల్లి,కుర్లపల్లి తండా, కొండ్రెడ్డి బావి, మామిళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మె ల్యేతోపాటు వైసీపీ ఎంపి అభ్యర్థిని బోయ శాంతమ్మ పాల్గొన్నారు. వారి వెంట జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోజు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడా సంతోషంగా ఉన్నారు. 33 రోడ్లు మంజూరు అయితే మీ చిన్నాన్న, మీ తమ్ముడు భాగస్వాములుగా ఉన్న కాంట్రాక్ట్ సంస్థ ఆ పనులు చేయకుండా అడ్డుకున్నారని ఆయన ప్రత్యేకంగా మాజీ మంత్రి పరిటాల సునీతనుద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నన్ని రోజులూ ప్రజా సంపదను లూటీ చేశారు. దౌర్జన్యాలు చేశారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. అభివృద్ధి అంటే పరిటాల కుటుంబం ఆర్థికాభివృద్ధి అని నిరూపించారు. పేదల చదువు కోసం ఏ రోజు ఆలోచించలేదు. రైతులు పచ్చగా ఉండాలంటే వారికి నీళ్ల ఇవ్వాలని ఏ రోజు ఆలోచించలేదు. గ్రామాలు ప్రశాంతంగా ఉండా లని పరిటాల కుట ుంబం ఆలోచిం చలేదన్నారు. ప్రజలు ఏకదాటిగా 25 ఏళ్ల వారి కుటుం బానికి అవకాశం ఇచ్చిన చెప్పుకునేందుకు చేసిన పని ఒక్కటి కూడా లేదన్నా రు. రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటువేయాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ప్రభుత్వమే మీ ఇళ్ల వద్దకు వస్తుందని వారు తెలియజేశారు.

**పలువురు టిడిపి నాయకులు వైఎస్ఆర్‌సిపిలో చేరిక :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కనగానపల్లి మండలం చంద్ర చర్ల గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపి అబ్యర్థిని బోయ శాంతమ్మ ఆధ్వర్యంలో పలువురు నాయకులు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. మాజీ సర్పంచు రాయపాటి సాయిరాం, రాయపాటి శ్రీరాములు, రాయపాటి రాజగోపాల్, రాయపాటి మహేష్, బండి కృష్ణయ్య, తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.